

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట

మంగళవారం 01, జూలై 2025 పేజీలు - 8


## ఎంతో చరిత్ర కలిగిన ఛాయా సోమేశ్వర స్వామి దేవాలయం

### ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్



*నల్గొండ జిల్లా బ్యూరో*

ఎంతో చరిత్ర కలిగిన పానగల్ ఛాయా సోమేశ్వర స్వామి దేవాలయ ప్రాముఖ్యతను భద్రపరిచేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర దేవాదాయ, చేనేత, జౌళి శాఖల ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్ అన్నారు. సోమవారం ఆమె నల్గొండ సమీపంలోని పానగల్‌లో ఉన్న శ్రీ ఛాయా సోమేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించి ఛాయా సోమేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతేకాక అభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఛాయా సోమేశ్వర స్వామి దేవాలయ ప్రత్యేకత పై ఏమైనా సాహిత్యం ఉంటే ఇవ్వాలని అడిగారు. దేవాలయ చరిత్రను తెలుసుకున్న ఆమె దేవాలయ ప్రాముఖ్యతను, అదేవిధంగా శిల్ప విశిష్టత, చరిత్ర అన్నింటిని భద్రపరిచేలా చూడాలని ఆర్కిటెక్చర్ సూర్యనారాయణమూర్తి, అలాగే ధార్మిక పరిషత్ సలహాదారు గోవింద హల్లితో అన్నారు. ఆలయ అర్చకులు ప్రిన్సిపల్ సెక్రటరీకి పూర్ణకుంభంతో స్వాగతం పలికి విశేష పూజల అనంతరం వేద ఆశీర్వచనం అందించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆమె దేవాలయంలో ఉన్న కొనేరును సందర్శించారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, నల్గొండ ఆర్డీవో వై.అశోక్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## చెరువు గట్టు దేవాలయం కృషి చేస్తాం



### ప్రిన్సిపాల్ సెక్రటరీ, శైలజ రామయ్య



*నల్గొండ జిల్లా బ్యూరో*

చెరువుగట్టు శ్రీ జడల రామలింగేశ్వర స్వామి దేవాలయాన్ని మాస్టర్ ప్లాన్ ప్రకారం అభివృద్ధి చేస్తామని రాష్ట్ర దేవాదాయ, చేనేత, జౌళి శాఖల ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజా రామయ్యర్ తెలిపారు. సోమవారం ఆమె చెరువుగట్టులో ఉన్న శ్రీ జడల రామలింగేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రిన్సిపల్ సెక్రటరీకి, ఎమ్మెల్యేకు ఆలయ అర్చకులు, అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ముఖ్య కార్య నిర్వహణ అధికారి ఛాంబర్‌లో దేవాలయ అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై రాష్ట్ర దేవదాయశాఖ కమిషనర్ ఎస్.వెంకట్రావు, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఇతర సంబంధిత అధికారులతో కలిసి సమీక్ష నిర్వహించారు. ముందుగా రాష్ట్ర దేవాదాయశాఖ కమిషనర్ ఎస్.వెంకట్రావు దేవాలయానికి సంబంధించి 44 ఎకరాల స్థలం గుట్టపైన ఉండగా, కింద 90 ఎకరాల స్థలం ఉందని, ప్రస్తుతం దేవాలయ నిధులు 24 కోట్లు ఉన్నాయని, సంవత్సర ఆదాయం 14 నుండి 16 కోట్లు వస్తున్నదని, రెండు కిలోల 640 గ్రాముల బంగారు, 241 కిలోల వెండి ఉన్నట్టు వివరించారు. దేవాలయాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేందుకు ఉన్న అవకాశాలను, ప్రస్తుతం ఉన్న అస్తవ్యస్త నిర్మాణాలు, భవిష్యత్తులో దేవాలయ, భక్తుల అవసరాలు, తదితర వాటిపై వివరించారు. తర్వాత ప్రిన్సిపల్ సెక్రెటరీ మాట్లాడుతూ చెరువుగట్టు శ్రీ జడల రామలింగేశ్వర స్వామి మహత్యం, దర్శనానికి ఇతర జిల్లాల నుండి, ప్రత్యేకించి అమావాస్య రోజు లక్షల సంఖ్యలో వచ్చే ప్రజలు, ఆదాయం అన్ని తెలుసుకున్న తర్వాత రాబోయే 20, 30 సంవత్సరాలను దృష్టిలో ఉంచుకొని రామలింగేశ్వర స్వామి దేవాలయాన్ని ఏ విధంగా అభివృద్ధి చేస్తే బాగుంటుందనే విషయం పై సమీక్షించారు. ఈ సందర్భంగా సమావేశంలో పలు కీలక నిర్ణయాలను తీసుకోవడం జరిగింది. ముఖ్యంగా ప్రస్తుతం చేపట్టిన అన్ని రకాల అస్తవ్యస్త నిర్మాణాలనుంటిని వెంటనే నిలిపివేయాలని, మాస్టర్ ప్లాన్ ప్రకారం నిర్మాణాలు చేపట్టాలని, సాధ్యమైనంత త్వరగా కుంభాభిషేఖం జరిపించాలని, ఇందుకు స్థపతితో పాటు, ఇంజనీరింగ్ అధికారులు దేవాలయ పరిసరాలన్నింటినీ పర్యటించి పనికొచ్చే నిర్మాణాలు కొనసాగించడం, పనికి రానివాటినన్నింటిని వెంటనే ఆపేయడం చేయాలన్నారు. భక్తుల వసతికి డార్మెటరీ నిర్మాణాన్ని చేపట్టాలని, గుట్టపైన, కింద వాహనాలు ఆపేందుకు పార్కింగ్ అభివృద్ధి చేయాలని, ప్రణాళిక ప్రకారం స్థపతి సూచనలు, సలహాల మేరకు టాయిలెట్లు నిర్మించాలని, గిరిప్రదక్షిణకు ప్రణాళిక రూపొందించాలని, కళ్యాణ మండపం విస్తరించడానికి, అలాగే గుట్టపైకి వెళ్ళడానికి, ముఖ్యంగా మూడుగుండ్ల మిగతా 3లో

## ఎన్ఎంసి అనుమతుల మంజూరులో ఇబ్బందులకు ఆస్కారం ఉండదు

### - కలెక్టర్ హనుమంతరావు



*భువనగిరి జిల్లా బ్యూరో*

భువనగిరి జిల్లా కేంద్రంలోగల ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, వైద్య కళాశాలను జిల్లా కలెక్టర్ హనుమంత రావు, మెడికల్ కాలేజీ మానిటరింగ్ కమిటీ సభ్యులు డీఎంఈ నరేందర్, మహేశ్వరం మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ నాగేంద్ర, మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ రమేష్ రెడ్డి, సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు, చిన్నా నాయక్‌లతో కలసి, ప్రభుత్వ మెడికల్ కళాశాలను సందర్శించారు. అనంతరం జిల్లా కలెక్టర్ హనుమంతరావు అధ్యక్షతన జి.జి.హెచ్ సూపరింటెండెంట్ ఛాంబర్‌లో మెడికల్ కాలేజీ మానిటరింగ్ కమిటీ సభ్యులు డి.యం.ఈ నరేందర్, మహేశ్వరం మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ నాగేంద్ర ఆయా విభాగాల అధిపతులతో సమావేశమై అన్ని అంశాలపై కులం కుశంగా చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఒక్కో విభాగం వారీగా రోగులకు అందిస్తున్న వైద్య సేవలు, డాక్టర్లు, సిబ్బంది ఖాళీలు, అందుబాటులో ఉన్న సౌకర్యాలు, ఇంకనూ కొత్తగా సమకూర్చాల్సిన సదుపాయాలు తదితర వాటి గురించి కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. వివిధ విభాగాలను సందర్శించి అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించారు సేవలు, డాక్టర్లు, సిబ్బంది ఖాళీలు, అందుబాటులో జాతీయ మెడికల్ కౌన్సిల్ (ఎన్ఎంసీ) మార్గదర్శకాలకు అనుగుణంగా సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ నివేదికను అనుసరిస్తూ సదుపాయాల మెరుగుదల కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతామని తెలిపారు. ఆసుపత్రి, మెడికల్ కాలేజీల నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు ఉన్నా, తమ దృష్టికి తేవాలని సూచించారు. జీజీహెచ్ ఆధ్వర్యంలో అందిస్తున్న అధునాతన వైద్య సేవల గురించి ప్రజలకు తెలిసేలా చూడాలని, మిగతా 3లో




# ప్రైవేట్ పాఠశాలలో అధిక ఫీజులు తగ్గించాలి

## ఏఐఎస్ మండల అధ్యక్షులు గోపగోని ఉదయ్



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలో నడిపిస్తున్న ప్రైవేటు పాఠశాలలో అధిక ఫీజులను తగ్గించాలని ఏఐఎస్‌ఎఫ్ నాయకులు సోమవారం మండల విద్యాధికారినీ కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏ.ఐ.ఎస్.ఎఫ్ మండల అధ్యక్షులు గోపగోని ఉదయ్ మాట్లాడుతూ మండలంలోని ప్రైవేట్ పాఠశాలల్లో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అధిక పీజులను వసూలు చేస్తూ పేద ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. ఫీజుల నియంత్రణ చట్టం ప్రకారం పాఠశాల లో విద్యార్థుల తల్లిదండ్రులచే కమిటీలు వేసి ఫీజులు నిర్ణయం చేయాలన్నారు. కానీ ఏ ఒక్క పాఠశాలలో కూడా తల్లిదండ్రుల కమిటీలు వేయడం లేదన్నారు. అట్లాగే సీబీఎస్ఈ పాఠ్యాంశాలు బోధించకుండా తప్పుడు ప్రచారాలు చేసుకుంటూ దాని పేరుతో అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. అలాంటి పాఠశాలలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రతి పాఠశాలలో ఆట స్థలం ఉండాలని, అర్హత గల టీచర్లను నియమించాలని డిమాండ్ చేశారు. పాఠ్యపుస్తకాలు యూనిఫామ్ అమ్ముతున్నటువంటి పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో నాగరాజు, శివ, పవన్ పాల్గొన్నారు.

### మృతుని కుటుంబానికి అండగా నిలిచి

# మానవత్వం చాటుకున్న పాల్వాయి స్రవంతి



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని వెలగలగూడెం గ్రామానికి చెందిన ఈదులకంటి అంజయ్య జయమ్మ దంపతుల కుమారుడు ఈదులకంటి అశోక్ ఇటీవల అకాల మరణం చెందారు. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు పాల్వాయి స్రవంతి మృతిని కుటుంబ సభ్యులను ఫోన్‌లో పరమార్శించి తన ప్రగాఢ సానుభూతినీ తెలిపి తన వంతుగా 10,000 రూపాయల ఆర్థిక సహాయంను పంపించారు. అలాగే బిఆర్ఎస్ పార్టీ వెలగల గూడెం గ్రామ శాఖ తరపున రూ. 10,000 రూపాయలు ఆర్థిక సహాయం మొత్తం రూ. 20,000 రూపాయలను సోమవారం మృతిని కుటుంబ సభ్యులను అందేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఉపసర్పంచ్ మేకల శ్రీనివాస్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు సురిగి రవి, వార్డు మెంబర్ సురిగి లింగస్వామి, దాం మహేష్ యాదవ్, ఈదులకంటి శంకరయ్య, తాందారు లింగస్వామి, డొంకల పరమేష్, ఈదులకంటి మారయ్య, ఈదులకంటి సైదులు పాల్గొన్నారు.

### బేతవోలులో ఆశాజ్యోతి ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో

# నోట్ పుస్తకాల పంపిణీ

చిలుకూరు, మేజర్‌న్యూస్ : చిలుకూరు మండలం బేతవోలు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఆశాజ్యోతి ఫౌండేషన్ యుఎస్ఏ ఇండియా వారు పాఠశాల విద్యార్థులకు చేయూతనందించి వారి పురోభివృద్ధికి సహకారం అందించడం ఎంతో ఆనందదాయకమని దాతల సహకారంతో విద్యార్థులు ఎంతో ప్రగతిని సాధించి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని చిలుకూరు మండలం విద్యాధికారి మరియుబేతవోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఎం గురువయ్య పిలుపునిచ్చారు. తమ పాఠశాలలో ఆశాజ్యోతి ఫౌండేషన్ యుఎస్ఏ ఇండియా వారు పాఠశాలలో ఉన్నటువంటి విద్యార్థిని విద్యార్థులకు 120 స్కూల్ బ్యాగులు, 1200 నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆశాజ్యోతి ఫౌండేషన్ కోఆర్డినేటర్ నందకుమార్ పాఠశాల పూర్వ విద్యార్థి అయినటువంటి ఆశాజ్యోతి పౌండేషన్ వ్యవస్థాపకులలో ఒకరైనటువంటి కరుణాకర్ సోదరుడు వంశీ ఉపాధ్యాయులు సుధాకర్ చేతుల మీదుగా విద్యార్థినీ విద్యార్థులు అందరికీ బ్యాగులు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దాతలను పాఠశాల వారు వారిని ఘనంగా సత్కరించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బేతవోలు గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, విద్యాధికారి చిలుకూరు ఎం.గురువయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు చందా శ్రీనివాస రావు కోటేశ్వరరావు వీరబాబు, శౌరి, వెంకన్న కల్పన ఉపేందర్ శ్రీరామ్, వెంకటేశ్వర్లు, ప్రకాష్, నరసింహారావు, లాల్, శ్రీధర్, రాజ్యం తదితరులు పాల్గొన్నారు.




# ఇందిరమ్మ లబ్ధిదారుని పై పిఏసిఎస్ చైర్మన్ వర్గీయులు దాడి...?

### - తన అనుచరగణంతో హత్యాయత్నానికి పాల్పడిన చైర్మన్ వర్గీయులు...?

### - ఘట్టుప్పల్ పీఎస్‌లో ఫిర్యాదు చేసిన బాధితుడు.!

మునుగోడు, మేజర్‌న్యూస్ : మునుగోడు నియోజకవర్గం ఘట్టుప్పల్ మండలం నామాపురం గ్రామానికి చెందిన ప్రస్తుత శివన్నగూడెం బిఆర్ఎస్ పార్టీ పిఏసిఎస్ చైర్మన్ వర్గీయులు తన సొంత తమ్ముడిపై దాడికి పాల్పడిన ఘటన మండలంలో సోమవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే నామాపురం గ్రామానికి చెందిన బాలేం బుగ్గ రాములుకు ఉండటానికి గూడు లేక ఇబ్బందులు ఎదుర్కొంటూ ఇందిరమ్మ మంజూరు చేయాలనీ ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకున్నారు. అతనీ దరఖాస్తును పరిశీలించిన అధికారులు గూడు కల్పించడానికి ఇందిరమ్మ ఇల్లును మంజూరు చేసింది. అట్టి స్థలంలో ప్రభుత్వం నిర్దేశించిన గడువు లోపల ఇంటి నిర్మాణ పనులు ప్రారంభించుకోవాలని అధికారుల ఆదేశాల మేరకు పనులు చేసుకుంటున్నారు. కానీ అట్టి స్థలం నాది అని చెప్పి శివన్నగూడెం పిఏసిఎస్ చైర్మన్ తన అనుచర వర్గంతో సోమవారం హత్యాయత్నానికి ప్రయత్నించి దాడికి పాల్పడినట్లు బాధితుడు కన్నీరుమున్నీరు అయ్యాడు. వాస్తవానికి మేము ముగ్గురు అన్నదమ్ములు అని, ఎవరికి వాళ్లు ఇంటి స్థలాలు పంచుకున్నామని బాధితుడు వాపోయారు. కానీ తనకు మంజూరైన ఇందిరమ్మ ఇల్లు స్థలం అక్రమంగా, దౌర్జన్యంగా నాపై నా అన్న చైర్మన్ తన అనుచర వర్గంతో దాడికి ప్రయత్నించాడనీ అవేదన వ్యక్తం చేశాడు. నేను వెంటనే గట్టుప్పల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు



తెలిపాడు. ఇకనైనా జిల్లా, మండల అధికారులు పట్టించుకోని తనకు మంజూరైన ఇందిరమ్మ ఇల్లు కట్టుకోవడానికి అడ్డు తగులుతున్న వ్యక్తిపై తక్షణమే చర్యలు తీసుకొని చైర్మన్ పదవిని నుంచి వైదొలగించి నాకు న్యాయం చేయగలరని బాధితుడు వేడుకుంటున్నారు.

# శ్రీ ప్రసన్న ఇండస్ట్రీస్‌ను ప్రారంభించిన మాల మహానాడు నాయకులు

దేవరకొండ, మేజర్‌న్యూస్ : డిండి మండల కేంద్రం దేవరకొండ రోడ్‌లో ఏర్పాటు చేసిన శ్రీ ప్రసన్న ఇండస్ట్రీస్ షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాల మహానాడు జాతీయ అధ్యక్షులు తాళ్లపల్లి రవి, బహుజన మేధావి అంబేద్కరిస్ట్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపల్ డాక్టర్ యేకుల రాజారావు, నల్లగొండ జిల్లా అధ్యక్షులు బొప్పాని నగేష్, హాజరై, షాప్‌ను ప్రారంభించి, షాప్ యజమాని నూనె ప్రసన్న కుమారును అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాల మహానాడు నాయకులు మాట్లాడుతూ యువత స్వశక్తిగా ఎదగాలని అన్ని రంగాల్లో రాణించాలన్నారు. ప్రసన్న ఇండస్ట్రీస్‌లో ఎండుమిర్చి కారం, అల్లం పేస్ట్ అన్ని రకాల పప్పులను మా యొక్క ఇండస్ట్రీస్ నందు పట్టబడును సరసమైన ధరలకు అమ్మబడును కావున పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోగలరని షాప్ యజమాని ప్రసన్నకుమార్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ భూతం సైదులు మాల మహానాడు డివిజన్ అధ్యక్షులు యేకుల సురేష్, మాల మహానాడు దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షులు బోయిని చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి మేడ సైదులు, మాల మహానాడు ఉపాధ్యక్షులు అవుట మల్లేష్, పీఏ పల్లి మండల అధ్యక్షులు రెడ్డి మల్ల రవి, మాల మహానాడు సీనియర్ నాయకులు బాలకృష్ణ, మాల మహానాడు సోషల్ మీడియా కోఆర్డినేటర్ చేపూరి మురళి, మాల మహానాడు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# చెరువు గట్టు దేవాలయం కృషి చేస్తాం

(మొదటిపేజీ తరువాయి)

వద్దకు వెళ్లేందుకు నడకదారి ప్రణాళిక రూపొందించాలని, శాస్త్రీయ పద్ధతిలో క్యూ లైన్ల నిర్మాణం చేపట్టాలని, వాహన మండపం, గోశాల, ప్రస్తుతం ఉన్న నడక దారికి మరమ్మతు, సీసీ కెమెరాల పెంచడం, దేవాలయ భూమికి సంబంధించి భూ సేకరణ పూర్తి చేయడం, చెరువు, కోనేరు అభివృద్ధికి అధ్యయనం చేసి ప్రణాళిక రూపొందించాలన్నారు. ఈఓ పోస్ట్ గ్రేడ్ పెంచడం, దేవాలయానికి ప్రతి సంవత్సరం వచ్చే ఆదాయాన్ని, ఖర్చులను దృష్టిలో ఉంచుకొని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఇదివరకు మంజూరు చేసిన 12 కోట్ల రూపాయల పనులను ఆమె సమీక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణలోని అన్ని దేవాలయాలకు పునర్వైభవం తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నదని, ఇందులో భాగంగా రాష్ట్రంలోని నాలుగైదు పెద్ద దేవాలయాలకు మాసూర్ ప్లాన్లు సైతం రూపొందించినట్లు తెలిపారు. అదే విధంగా జడల రామలింగేశ్వర స్వామి దేవాలయానికి మాస్టర్ ప్లాన్‌ను రూపొందిస్తామని, ఇకపై చేపట్టే అన్ని పనులు మాస్టర్ ప్లాన్ ప్రకారమే చేపట్టడం జరుగుతుందని తెలిపారు. నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం మాట్లాడుతూ చెరువుగట్టు శ్రీ జడల రామలింగేశ్వర స్వామి దేవాలయంపై ప్రజలు ఎంతో విశ్వాసంతో వస్తారని, ఇక్కడ సరైన వసతులు లేనందున ఇబ్బందులు పడుతున్నారని, పరిశుభ్రత లేదని, అస్తవ్యస్త నిర్మాణాలు ఉన్నాయని, అమావాస్య రోజు సుమారు 60000 మంది ఇక్కడ నిద్ర చేస్తారని, వారికి టాయిలెట్ సౌకర్యాలు, గుట్టపై నుండి కిందికి దిగేందుకు ప్రత్యేక రహదారి, గిరిప్రదక్షిణ, కళ్యాణ మండపం విస్తరణ, క్యూ లైన్‌ల ఆధునికీకరణ, కోనేరు, చెరువు అభివృద్ధికి, 3 గుండ్ల వద్దకు వెళ్లేందుకు నూతన సాంకేతికతో దారి ఏర్పాటు, ప్రస్తుతం ఉన్న ఆదాయాన్ని సరైన విధంగా వినియోగించుకునే ఏర్పాటు, వాహన మండపం, మెట్ల దారి విస్తరణ, కాటేజీల నిర్మాణం, తదితర వాటిపై సూచనలు చేశారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ చెరువుగట్టుకు పునర్వైభవం తీసుకొచ్చేందుకు ఒక శాస్త్రీయ పద్ధతిలో ముందుకు వెళ్లడం జరుగుతుందని, ఇటీవల ప్రభుత్వం జిల్లాకు చెరువుగట్టు సమీపంలో హరిత హోటల్ మంజూరు చేసిందని, అయితే స్థలానికి సంబంధించి ఎస్‌సి సంక్షేమ శాఖ నుండి క్లీరెన్సు రావాల్సి ఉందని, అలాగే పార్కింగ్ అతి ముఖ్యమని, కళ్యాణ సమయంలో ఒకరిపై ఒకరు పడి తోసుకోకుండా ఒక శాశ్వత పరిష్కారం కనుగొనాలని, ఇందుకు జిల్లా యంత్రాంగం పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు. ధార్మిక పరిషత్ ప్రత్యేక సలహాదారు గోవింద హాళ్లి మాట్లాడుతూ నల్గొండ వద్ద ఉన్న చెరువుగట్టు అతి పురాతనమైన దేవాలయాలలో రెండవదని, ఒకటి చిత్తూరు జిల్లా గుడిమల్లలో ఉందని, ఈ క్షేత్రం 108వ పరశురామ క్షేత్రంగా నిలుస్తున్నదని, చెరువుగట్టు దేవాలయానికి పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు కృషి చేయాల్సి ఉందని, యాదగిరిగుట్టలో నరసింహ స్వామి, చెరువుగట్టులో పరమేశ్వర స్వామి గుర్తుకొచ్చేలా అభివృద్ధి చేపట్టాలని, వచ్చే పరుశురామ జయంతి నాటికి దేవాలయంలో ఏదైనా విశేషమైన కార్యక్రమం చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం ప్రిన్సిపల్ సెక్రటరీ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ చెరువుగట్టు జడల రామలింగేశ్వర స్వామి అభివృద్ధికి, పునర్వైభవం తీసుకువచ్చేందుకు చేపట్టనున్న చర్యలపై వివరించారు. రాష్ట్రంలోని ప్రముఖ దేవాలయాలను అభివృద్ధి చేసినట్లుగానే చెరువుగట్టు రామలింగేశ్వర స్వామి దేవాలయాన్ని అభివృద్ధి చేస్తామని చెప్పారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సెక్రెటరీ ఎండోమెంట్ కమిషనర్, జిల్లా కలెక్టర్లు కళ్యాణ మండపం, కోనేరు, మెట్ల దారి, కాలభైరవ, ఆంజనేయ స్వామి దేవాలయ దర్శనం పాటు, పరిసరాలను పరిశీలించారు. స్థపతి వళ్ళీనాయగం, ఆర్కిటెక్చర్ సూర్యనారాయణమూర్తి, నల్గొండ ఆర్డీవో వై.అశోక్ రెడ్డి, డిఎస్పి శివరాం రెడ్డి, దేవాదాయ శాఖ ఎస్ఈ ఓంప్రకాష్, ఈఈ శ్రీనివాస శర్మ, స్థానిక అధికారులు, తదితరులు ఈ సమీక్షయ సమావేశానికి హాజరయ్యారు.

# బీజేపీకి రాజాసింగ్ రాజీనామా చేయడం పార్టీకి తీరని లోటు

## – మాజీ బీజేపీ నాయకులు శివ గౌడ్



కొండమల్లేపల్లి రూరల్, మేజర్‌న్యూస్ : బీజేపీకి రాజాసింగ్ రాజీనామా చేయడం పార్టీకి తీరని లోటని మాజీ బీజేపీ నాయకులు చెనగోని శివ గౌడ్ తెలిపారు. రాజా సింగ్‌ని పార్టీ నుండి బయటకు పోయేలా చేసిన పార్టీ మనుగడ చాలా కష్టమని, ఆయన లేని గోశామహల్ నియోజకవర్గాన్ని ఊహించడం చాలా కష్టం బయట నుండి వచ్చి డబ్బు మదంతో పార్టీలో పెత్తనం చేసే వారి సంఖ్య ఎక్కువ అవుతుందని అన్నారు. పార్టీలో ఉన్న కొందరు నాయకులు తమ ఆధిపత్యం కొరకు తమకు అనుమాయులుగా వుండే వారికి మాత్రమే పదవులు కట్టబెట్టి పార్టీ నాశనాన్ని కోరుకుంటున్నారు ఇలాగే జరిగితే బీజేపీ తెలంగాణలో అధికారంలోకి రావడం పగటి కలగానే మారుతుందని పార్టీ పెద్దలు గమనించాలి మోడీ నమ్మకంతో పని చేస్తున్న కార్య కర్తలు కూడా రాష్ట్ర నాయకులు, గల్లీ నాయకుల వల్ల పార్టీ నుండి వెళ్లిపోకుండా చూసుకోవాల్సిన అవసరం ఉంది. పక్క పార్టీలకు అమ్ముడు పోయే చేతగాని నాయకులను నమ్ముకుంటే పార్టీ పరిస్థితి అధోగతి కావడం జరుగుతుందని తెలిపారు.

# లబ్ధిదారుల నుండి డబ్బులు వసూలు చేస్తున్న నాయకులు

## - పడమటి జగన్మోహన్ రెడ్డి

*భువనగిరి జిల్లా బ్యూరో*



భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇళ్లు అర్హులైన వారికి పంపిణీలో అవకతవకలు జరగడంపై తాసిల్దార్ కార్యాలయంలో ఇన్చార్జికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు కాగానే వెంటనే అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ చేస్తామని చెప్పి కూడా జాప్యం చేస్తూ ఎవరి వార్డులో వాళ్లు ఇందిరమ్మ ఇళ్ల పంపిణీదారుల కమిటీలు అని ఏర్పాటు చేసుకోమని లబ్ధిదారుల నుండి డబ్బులు వసూలు చేస్తూ లబ్ధిదారులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చే ఇందిరమ్మ ఇళ్లలో కేంద్ర ప్రభుత్వం మెజార్టీ వాటా ఇస్తున్న విషయం ప్రజలకు తెలియచేస్తామని అన్నారు. అలాగే మాజీ రాష్ట్ర నాయకులు సూర్వి శ్రీనివాస్ గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి నీలం రమేష్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల వద్ద డబ్బులు వసూలు చేసిన కాంగ్రెస్ కార్యకర్తలను వెంటనే అరెస్టు చేసి తగిన చర్యలు తీసుకోవాలని అలాగే లేనియెడల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో అర్హుల కోసం పోరాటం చేస్తామని డిమాండ్ చేస్తున్నాము. ఈ సందర్భంగా పాల్గొన్నవారు జిల్లా కౌన్సిల్ మెంబెర్ కోళ్ల బిక్షపతి, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ జనగాం కవిత నరసింహచారి, పట్నం కపిల్, మేడి కోటేష్, నల్లమాస వెంకటేష్, పట్టణ ప్రధాన కార్యదర్శులు రాళ్లబండి కృష్ణ చారి, ఉడుత భాస్కర్, పట్టణ ఉపాధ్యక్షులు కొల్లోజు సతీష్, యాట వెంకటేష్, పట్టణ కార్యదర్శులు ఇండ్ల సత్యవతి, కొలిచెలిమా మల్లికార్జున్, ఎదుగాని సంతోష్, పోతంశెట్టి భరత్, నర్సింగ్, కానుకుంట్ల రమేష్, ఉషా కిరణ్, వాస నర్సింగ్, రావుల సంతోష్, తుమ్మల నాగేష్, ఎరుపుల శివ లబ్ధిదారులకు మా వార్డులో అన్యాయం జరిగిందని మాట్లాడారు, గీస కొండల్, గాయపాక పృద్వి, కానుకుర్తి నవీన్, మంగు నరసింహారావు పాల్గొన్నారు.

## ప్రజలను దృష్టిలో ఉంచుకొని బస్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేసినందుకు

# ఎమ్మెల్యేకు మోటకొండూరు మండల ప్రజల తరపున ధన్యవాదములు





యాదగిరిగుట్ట, మేజర్ న్యూస్ : సోమవారం ఆలేరు నుండి వయా మోట కొండూరు మీదుగా వలిగొండ వరకు, చెరువుగట్టు శ్రీ జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానం భక్తులను, మోటకొండూరు మండల ప్రజలను దృష్టిలో ఉంచుకొని బస్సు సౌక ర్యాన్ని ఏర్పాటు చేసినందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలన్నకి మోటకొండూరు మండల ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము. అదేవిధంగా స్థానిక ఎమ్మెల్యే చెప్పగానే వెంటనే స్పందించి ఈ బస్సును ఏర్పాటు చేసినటువంటి నల్లగొండ ఆర్.ఎం.కి, యాదగిరిగుట్ట డి.ఎం.కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము.

# ఎన్ఎంసి అనుమతుల మంజూరులో ఇబ్బందులకు ఆస్కారం ఉండదు

(మొదటిపేజీ తరువాయి)

తద్వారా ప్రభుత్వ ఆసుపత్రుల పనితీరు పట్ల ప్రజల్లో నమ్మకం పెంపొందుతుందని సూచించారు. వైద్య కళాశాలలో జాతీయ మెడికల్ కౌన్సిల్ నిబంధనలు, మార్గదర్శకాలకు అనుగుణంగా అవసరమైన అన్ని వసతులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని, తద్వారా ఎన్ఎంసీ అనుమతుల మంజూరీలో ఇబ్బందులకు ఆస్కారం ఉండదని కలెక్టర్ సూచించారు. వైద్య విద్యార్థులు సంఖ్యకు అనుగుణంగా ప్రొఫెసర్‌లు, అసిస్టెంట్, అసోసియేట్ ప్రొఫెసర్లు, బోధనేతర సిబ్బంది ఉండాలన్నారు. ఆయా విభాగాలలో ఖాళీలు ఉంటే, వాటి వివరాలను తెలపాలన్నారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# గుర్రంపోడులో మహిళ దారుణ హత్య



గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : గుర్రంపోడు మండలంలో దారుణం చోటు చేసుకుంది. మహిళ పై ఓ ఆర్ఎంపీ అఘాయిత్యానికి పాల్పడి మృతికి కారణమైన ఘటన చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం జూనూతల గ్రామానికి చెందిన మంకెన జ్యోతి(35) బ్రతుకుతెరువు కోసం మిర్యాలగూడలో తన భర్త, ఇద్దరు పిల్లలతో నివాసం ఉండేవారు. జ్యోతి తన అత్త అనారోగ్యం దృష్ట్యా జూనూతల గ్రామానికి వస్తూ పోతూ ఉండేది. ఇదే క్రమంలో అదే గ్రామానికి చెందిన ఆర్ఎంపీ వైద్యుడు మహేష్‌తో పరిచయం ఏర్పడి వివాహేతర సంబంధానికి దారి తీసినట్టు సమాచారం. ఆదివారం మిర్యాలగూడలో భర్తతో గొడవపడి జ్యోతి మల్లేపల్లికి వచ్చి మహేష్‌తో కారులో వెళ్లినట్టు సమాచారం. మహేష్ జ్యోతీపై అత్యాచారం చేసి, ఏవో నాలుగు రకాల మాత్రలను బలవంతంగా మింగించి అనంతరం అపస్మారక స్థితిలోకి వెల్లాక ఇంజక్షన్ ద్వారా విష పదార్థాలను తన ఒంట్లోకి పంపించాడు. రాత్రి గుర్రంపోడు పోలీసులు పెట్రోలింగ్ వెళ్లిన సమయంలో కాచారం గ్రామ సమీపంలో నిలిపి ఉంచిన కారును గమనించారు. పోలీసులు వెళ్ళి చూడగా మహిళా అపస్మారక స్థితిలో ఉన్నట్టు గమనించి దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం హైద్రాబాద్ ఉస్మానియా ఆసుపత్రికి తీసుకువెళ్లగా చికిత్స పొందుతూ మహిళ మృతి చెందింది. ఆర్ఎంపీ వైద్యుడైన మహేష్‌ను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. కేసుకు సంబంధించిన నిజా నిజాలు పోలీసుల విచారణ అనంతరం తెలిసే అవకాశం ఉంది.

# స్పటిక లింగానికి పూజలు

యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రంలో సోమవారం వేకువ జామున సుప్రభాతంతో మొదలై నిత్యారాధనలతోపాటు ప్రత్యేక అర్చనలు చేపట్టారు. ఆర్జిత సేవ రాత్రి ప్రతిష్ట మూర్తులకు ఆరాధన సహస్రనామార్చన నిర్వహించారు. అనుబంధంగా కొనసాగుతున్న మందిరంలో రామలింగేశ్వరుని కొలుస్తూ అభిషేకం అర్చనలు, రుద్రహోమం నిర్వహించారు. పాతగుట్ట ఆలయంలో లక్ష్మీ నరసింహ స్వామిని ఆరాధిస్తూ నిత్య ఆరాధనతో పాటు కళ్యాణోత్సవ పర్వాలు నిర్వహించారు. రాత్రి ఏడు గంటల 30 నిమిషాలకు అర్చన రాత్రి ఎనిమిది గంటల పదిహేను నిమిషాలకు దర్శనాలు ప్రారంభం 9 గంటలకు ఆగింపు అనగా నివేదన తదుపరి ద్వారబంధన.



# ఇందిరమ్మ ఇళ్లపై అక్రమ వసూలు చేస్తున్న కాంగ్రెస్ పార్టీ

## - ఏవి కిరణ్ కుమార్

భువనగిరి జిల్లా బ్యూరో

భువనగిరి పట్టణంలోని 35 వార్డులలో ఇందిరమ్మ కమిటీ పేరుతో కమిటీ సభ్యులు అయినా కాంగ్రెస్ పార్టీ నాయకులు డబ్బులు వసూలు చేస్తూ నిజమైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వకుండా వారి కుటుంబ సభ్యులకు మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, వారికి నచ్చిన వారికి, డబ్బులు ఇచ్చిన వారికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తూ అక్రమాలకు పాల్పడు తున్న కాంగ్రెస్ పార్టీ నాయకుల పై, రేషన్ కార్డులు ఇప్పిస్తామని చెప్పి డబ్బులు వసూలు చేస్తున్న నాయకులపై 3,4 రోజులు అవుతున్న వరకు కూడా భువనగిరి శాసనసభ్యులు అనిల్ కుమార్ రెడ్డి దీనిపై ఎలాంటి చర్యలు తీసుకోనందున, ఇందిరమ్మ లబ్ధిదారులకు తక్కువ ధరకు సీకు, ఉచిత ఇసుక ఇస్తామని మంత్రులు తెలియజేసి ఇక్కడ ఇందిరమ్మ ఇండ్లు మొదలైనప్పటికీ ఎక్కడ కూడా వారికి ఇవి అందడం లేదని వీటికి నిరసనగా భువనగిరి పట్టణంలోని ప్రిన్స్ చౌరస్తా వద్ద టిఆర్ఎస్ పార్టీ పట్టణ, మండల శాఖ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. అనంతరం ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేసి అనంతరం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో స్థానిక సంస్థల అదనపు జాయింట్ కలెక్టర్‌కి ఇందిరమ్మ ఇండ్లలలో జరిగిన అవినీతిని విచారించి పేద ప్రజలకు, నిజమైన లబ్ధిదారులకు న్యాయం జరగాలని అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని ఇందిరమ్మ కమిటీలను రద్దుచేసి ప్రభుత్వ అధికారుల చేత లబ్ధిదారుల నిర్ణయించాలని తెలపడం




జరిగింది. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కొలుపుల అమరేందర్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఎన్నబోయిన ఆంజనేయులు, టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్ కుమార్, మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు టిఆర్ ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి సభ్యులు బీరు మల్లయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ పెంట నరసింహ, నాయకులు నువ్వుల సత్యనారాయణ, అతికం లక్ష్మీనారాయణ గౌడ్, ఇట్టబోయిన గోపాల్, అందే శంకర్, కుశంగల రాజు, కడారి వినోద్, ఖాజా అజీముద్దీన్, దిడ్డికాడి భగత్, శ్రీనివాస్, కాజం, నెలకొండ శివకుమార్ సుభాష్ అంజద్ పెంట నితీష్ నాగారం సూరజ్ యాస సంతోష్ సైదులు ఇస్మాయిల్ ముజీబ్ అమీర్ ఇండ్ల శ్రీను శాగంటి నరసింహ గుర్రాల శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# దేవస్థానంలో పనిచేసిన స్వీపర్లు పదవి విరమణ



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానంలో 1991 సంవత్సరంలో స్వీపర్లుగా నియామకం కాబడి సుమారు 34 సంవత్సరముల సర్వీస్ పూర్తి చేసినటువంటి పి.నర్సిరెడ్డి, సిహెచ్.వీరస్వామి కె.లక్ష్మీనారాయణ వారలు ప్రభుత్వ ఉత్తర్వులకు లోబడి పదవి విరమణ గావించబడినారు. వీరు శ్రీ స్వామివారికి చేసిన సేవలను చైర్మన్, డిప్యూటీ ఈవో, దేవస్థాన సిబ్బంది అందరూ కొనియాడినారు. వీరికి శ్రీ స్వామివారి ఆశీస్సులు ఉండాలని ప్రధాన అర్చకులు, ఉప ప్రధానార్చకులు ఆశీర్వదించినారు.

# బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా రామచంద్రరావు ఎంపిక వెనుక బీఆర్ఎస్ హస్తం ఉంది

## ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య




యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : పఠాన్ చెరువు పాశమైలారంలో జరిగిన దురదృష్ట ఘటనలో మృతి చెందిన కార్మికులు, సిబ్బంది పట్ల చింతిస్తూ వారి కుటుంబాలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా రామచంద్రరావు ఎంపిక వెనుక బీఆర్ఎస్ హస్తం ఉందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అసెంబ్లీలోని మీడియా పాయింట్‌లో సోమవారం సాయంత్రం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య మాట్లాడుతూ కేసీఆర్ సూచనల మేరకే బీజేపీ అధిష్టానం రామచంద్రరావును రాష్ట్ర అధ్యక్షుడిగా ఎంపిక చేసిందన్నారు. బీఆర్ఎస్ పార్టీ సూచనలతో బలహీన అధ్యక్షుడిని మోడీ, అమిత్ షా నియమించారన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ విలీన ప్రక్రియ సాఫీగా సాగడం కోసమే రామచంద్రరావు ఎంపిక జరిగిదన్నారు. బీఆర్ఎస్‌ను గట్టిగా వ్యతిరేకించే వారిని అధ్యక్షుడిని చేస్తే తమ పన్నాగం ఫలించదని కేసీఆర్ ఎత్తులు వేశరన్నారు. కేసీఆర్ ఎత్తులకు మోదీ, అమిత్ షా, నడ్డా తలవంచారన్నారు. తెలంగాణలో బీజేపీ కార్యకర్తలు ఒకటి కోరుకుంటే అధిష్టానం మరోలా ఆలోచించిందన్నారు. రామచంద్రరావు నాయకత్వం లో త్వరలో బీఆర్ఎస్ పార్టీ బీజేపీలో విలీనం అవుతందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌ను, సీఎం రేవంత్ రెడ్డిని ఆపడం కోసమే బీజేపీతో చేతులు కలపవడానికి బీఆర్ఎస్ నాయకులు సిద్ధమయ్యారని రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉంటే రాష్ట్రంలో తమకు నూకలు చెల్లినట్లేనని కల్వకుంట్ల కుటుంబం భయపడుతోంద న్నారు. రేవంత్ రెడ్డి ఇప్పటికే బీఆర్ఎస్‌ను అసెంబ్లీ ఎన్నికల్లో ఓడించారు. పార్లమెంట్ ఎన్నికల్లో జీరో చేశారు. స్థానిక సంస్థల్లో పోటీ చేయడానికి అభ్యర్థులు కూడా లేని స్థితికి బీఆర్ఎస్ చేరిందన్నారు. అందుకే బీజేపీలో విలీనం అవ్వడానికి ఉవ్విళ్లూరుతోందన్నారు. బీజేపీ నాయకత్వానికి బీసీల పైన ప్రేమ లేదని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల సమయంలో బీజేపీకి బీఆర్ఎస్ అవయవ దానం చేసి 8 సీట్లు గెలిపిం చిందని బీజేపీ కోసం తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ ఆత్మహత్య చేసుకుందన్నారు. తాను రాజకీయంగా చచ్చిపోయి బీజేపీని బతికించిందని బీఆర్ఎస్ నాయకులు స్వయంగా బీజేపీకి ఓట్లు వేసి ఆ పార్టీ ఎంపీ అభ్యర్థులను గెలిపించారన్నారు. ఇప్పుడు ఆ రుణం తీర్చుకోవడానికి బీజేపీ అధిష్టానం రామచంద్రరావు లాంటి వీక్ నాయకుడిని అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. బీజేపీలో బీఆర్ఎస్‌ను విలీనం చేయడానికి ఎప్పటి నుంచో కేసీఆర్, కేటీఆర్ ప్రయత్నిస్తున్నారు. కేసీఆర్ కూతురు కవిత స్వయంగా ఈ విషయాన్ని బయట పెట్టిందన్నారు. తాను తీహార్ జైలులో ఉన్నప్పుడే విలీన ప్రతిపాదన తీసుకువస్తే వ్యతిరేకించానని కవిత తేల్చి చెప్పిందన్నారు. కేటీఆర్, హరీష్ రావు గతంలో ఢిల్లీ వెళ్లి అర్ధరాత్రి బీజేపీ నాయకులతో మంతనాలు జరిపి వచ్చారని బీర్ల అయిలయ్య తెలిపారు.


# రాత్రి షెల్టర్‌లో ఉచిత మెడికల్ క్యాంపు

## – షార్ప్ సంస్థ అధ్యక్షురాలు డాక్టర్ ప్రమీల

భువనగిరి జిల్లా బ్యూరో




భువనగిరి యాదాద్రి జిల్లాలో నిర్వహించేటువంటి నిరాశ్రయుల రాత్రి షెల్టర్‌లో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమాన్ని డాక్టర్ బి.ప్రమీల నిర్వహిస్తున్నారు మెక్మా అధ్యక్షతతో మున్సిపల్ ఆధ్వర్యంలో నడుస్తున్నటువంటి ఈ షెల్టర్ హోం షార్ప్ సంస్థ గత రెండు సంవత్సరాల నుంచి నడపడం జరుగుతుంది. అదేవిధంగా గవర్నమెంట్ డాక్టర్ నిరోషా సేవలు అందించడానికి వచ్చారు. ఈ మెడికల్ క్యాంపులో దాదాపుగా 50కి పైగా పేషెంట్స్ వచ్చి పరీక్షలు చేయించుకొని మందులు తీసుకోవడం జరిగింది. ముఖ్యంగా ఇక్కడికి వచ్చినటువంటి పేషెంట్స్ ఆస్టియో ఆర్థరైటిస్ బిపి షుగర్, ఆస్తమాతో ఇబ్బంది పడుతున్నటువంటి వారు రావడం జరిగింది. ఇక్కడికి వచ్చినటువంటి పేషంట్లను ముఖ్యంగా స్త్రీలు పెద్దవారు వారిని రాలేని పరిస్థితిలో ఉన్నప్పుడు కూడా సఖి బ్యాండ్ ద్వారా ఈ మెడికల్ క్యాంపుకి మొబిలైజ్ చేసి వారికి పరీక్షలు నిర్వహించి కావలసినటువంటి మందులను ఇవ్వడం జరిగింది. అదేవిధంగా వారికి ఇతర త్రా రక్త పరీక్షలు అవసరమైనచో బస్తీ దావకానికి, గవర్నమెంట్ హాస్పిటల్‌కి రిఫర్ చేయడం జరిగింది. డాక్టర్ నిరోషాతో షార్ప్ సంస్థ అధ్యక్షురాలు డాక్టర్ ప్రమీల ఆధ్వర్యంలో ఈ మెడికల్ క్యాంపు ఆర్గనైజ్ చేయడం జరిగింది. వారి సిబ్బంది అర్బన్ హెల్త్ సెంటర్ సిబ్బంది స్టాఫ్ నర్స్ సిస్టర్స్ ఆశాలు, ఏఎన్ఎంలు పాల్గొనడం జరిగింది. అదేవిధంగా షార్ప్ సిబ్బంది సరిత కవిత కృష్ణవేణి శ్రీనివాసరావు, సఖి సిబ్బంది కోటేశ్వరి, సుగుణ రాములు రమేష్ పాల్గొనడం జరిగింది.



# నిత్య అన్నదాన ప్రసాద వితరణ పథకానికి 25 లక్షల విరాళం

యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానమునకు భూపతి రాజు సూర్యనారాయణ రాజు కొండాపూర్, హైదరాబాద్ వాస్తవ్యులు వీరి మనవడు అనంత్ ఇషాన్ పేరున శ్రీ స్వామి వారి నిత్య అన్న ప్రసాద వితరణ పథకమునకు రూ 25 ఇరువది అయిదు లక్షల రూపాయలు విరాళము చెక్కు రూపేణా కార్యనిర్వాహణాధికారి ఎస్.వెంకట్రావ్ ఐఏఎస్ వీరికి అందజేశారు.

## ఉద్యోగ విరమణ సన్మానం



కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ పట్టణంలోని జడ్పీహెచ్ఎస్ అంబేద్కర్ కాలనీ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు కృష్ణారావు ఉద్యోగ విరమణ సందర్భంగా సోమవారం పాఠశాలలో సన్మాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యా అధికారి ఎండి సలీం షరీఫ్ పాల్గొని ఉపాధ్యాయ వృత్తిలో కృష్ణారావు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో గణపవరం కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు డి.వెంకటేశ్వర్లు, రాష్ట్ర నాయకులు కస్తూరి రాములు, ఉపాధ్యాయులు విద్యార్థులు, పాల్గొన్నారు.

## మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు యాదాద్రి పవర్ ప్లాంట్ బాధితుల ఆందోళన



మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట వీర్లపాలెం గ్రామస్తులు ఆందోళన. యాదాద్రి పవర్ ప్లాంట్‌ను పీర్లపాలెం గ్రామ పంచాయతీ పరిధిలో నిర్మించేటప్పుడు గ్రామంలో ప్రతి కుటుంబానికి ఉద్యోగం కల్పిస్తామని అప్పటి ప్రభుత్వము, ధర్మ ప్లాంట్ యాజమాన్యం హామీ ఇచ్చినారు. కానీ ఇంతవరకు కూడా మా గ్రామ ప్రజలకు ఎలాంటి ఉద్యోగ ఉపాధి అవకాశాలు నెరవేర్చలేదు. వెంటనే మా గ్రామ ప్రజలకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ఆందోళన చేపట్టినారు. అనంతరం సబ్ కలెక్టర్ నారాయణ అమిత్‌కు వినతిపత్రం అందించడం జరిగింది. కార్యక్రమంలో గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గురు చాయ్ టీ స్టాల్ ఓపెన్ చేసిన ఏకే ఫౌండేషన్ చైర్మన్ అనిల్ కుమార్

హాలియా, మేజర్‌న్యూస్ : హాలియా పట్టణంలోని సాగర్ రోడ్డులో శ్రీరాంపల్లి వాస్తవ్యులు యడవెల్లి గురువయ్య కొత్తగా ప్రారంభించిన టీ స్థాల్ "గురు చాయి"కి వారి ప్రత్యేక ఆహ్వానమేరకు వారి టీ స్టాల్‌ని సందర్శించి టీ సేవించి శుభాకాంక్షలు తెలియజేసి వినియోగదారులకు మంచి నాణ్యమైన, రుచికరమైన టీ అందజేసి వారి అభిమానాని చూరగోని వ్యాపారం బాగా వృద్ధి చెందాలని అభిలాషించిన ఎ.కె.ఫౌండేషన్ చైర్మన్, హైకోర్టు న్యాయవాది కట్టెబోయిన అనిల్ కుమార్.



## మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలకు సిద్ధం కావాలి

### జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి





హాలియా, మేజర్‌న్యూస్ : దేశంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు ఐక్యంగా ప్రజా పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. సోమవారం హాలియాలోని విశ్రాంతి ఉద్యోగుల భవనంలో నిర్వహించిన సిపిఎం నాగార్జున సాగర్ నియోజకవర్గ స్థాయి పార్టీ సభ్యుల రాజకీయ శిక్షణ తరగతులకు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభ ఉపన్యాసం చేసి ఆయన మాట్లాడారు. దేశంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం కార్మిక ప్రజా రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలన్నింటినీ కార్పొరేట్ సంస్థలకు కారుచౌకగా దారదత్వం చేస్తుందని అన్నారు. రైతులకు మన చట్టాలు తీసుకొచ్చి దొడ్డిదారి నఅమలు చేసే కుట్రలు చేస్తున్నారన్నారు. కార్మికులకు నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకొచ్చి కార్మికుల జీవితాలను నడిరోడ్డుకు తీసుకొచ్చిందని అన్నారు. కార్మికులు ఎనిమిది గంటల పని విధానానికి బదులుగా 12 గంటల పని విధానం అమలు చేయడానికి పూనుకుంటుందని దీనిని కార్మికులంతా వ్యతిరేకించాలని ఆయన అన్నారు. మోడీ ప్రభుత్వాన్ని చూస్తున్న విధానాలకు వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా జూలై 9న జరిగే దేశవ్యాప్త గ్రామీణ బంద్ ను జయప్రదం చేయాలని ఆయన అన్నారు. రాష్ట్రాల్లో రేవంత్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీల అమలను కచ్చితంగా అమలు చేయాలని, ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో, నిర్మాణంలో రాజకీయ జోక్యం నివారించి,లబ్ధిదారులకు ఇందులో చెల్లింపులు అవినీతి అక్రమంలో చోటు లేకుండా చూడాలని ఆయన కోరారు. అనంతరం నిర్వహించిన రాజకీయ శిక్షణ తరగతులలో మతం మతతత్వం అనే క్లాసును, సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ లిపిట్టల రవి, పార్టీ నిర్మాణం,పని పద్ధతులు,శాఖల నిర్మాణం అనే క్లాస్ ను సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చిన్నపాక లక్ష్మీనారాయణ పార్టీ సభ్యులకు క్లాస్ లను బోధించారు. క్లాసుల లో లిప్రిన్సిపాల్‌గా కొండేటి శ్రీను, మండల కార్యదర్శిలు అవుతా సైదయ్య, దైద శ్రీను, కందుకూరి కోటేష్, దుబ్బారాం చంద్రయ్య, జటావత్ రవి నాయక్, కత్తి లింగారెడ్డి, ఎస్.కే.బషీర్, నల్లబోతు సోమయ్య, కొప్పు వెంకన్న, వేములకొండ పుల్లయ్య, మల్లికంటి చంద్రశేఖర్, కారంపూడి ధనమ్మ, కోరే రమేష్, యశోద, రాజమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నాగారం నూతన సిఐగా డి.నాగేశ్వరరావు



తిరుమలగిరి మేజర్ న్యూస్ ః నాగారం నూతన సిఐగా డి.నాగేశ్వరరావు సోమవారం బాధ్యతలు చేపట్టారు. హైదరాబాద్ ఐజి కార్యాలయంలో సిఐగా విధులు నిర్వహించి నాగారం సర్కిల్ సిఐగా బాధ్యతలు చేపట్టారు. నాగారం సిఐగా విధులు నిర్వహించిన రఘువీర్‌రెడ్డిని హైదరాబాద్ ఐజీ కార్యాలయంకు బదిలీ చేశారు. నూతన సిఐ నాగేశ్వరరావు మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణ కు కృషి చేస్తామన్నారు. అసాంఘిక కార్యక్రమాలు, జూదం, గంజాయి, అక్రమ ఇసుక రవాణా వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. పోలీసు సిబ్బంది నూతన సిఐకి శుభాకాంక్షలు తెలిపారు.

## ఉద్యోగ విరమణ పొందిన నిరంజన్‌కు సన్మానం



నాగార్జునసాగర్,మేజర్‌న్యూస్ః స్థానిక మున్సిపాలిటిలో వార్డు ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తూ సోమవారం ఉద్యోగ విరమణ పొందిన మహమ్మద్ నిరంజన్‌ను రెవిన్యూ, మున్సిపల్‌శాఖ సిబ్బంది శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హజరైన పెద్దవూర తహసీల్దార్ శ్రీనివాసులు మాట్లాడుతూ నిరంజన్ తన సర్వీస్ కాలంలో ఎక్కువ కాలం రెవిన్యూశాఖకు సేవలందించారని,మున్సిపల్ కార్యాలయంలో వార్డు ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తూ తాను పనిచేసిన రెవిన్యూ, మున్సిపల్‌శాఖలో విధి నిర్వహణలో మంచిపేరు తెచ్చుకున్నారన్నారు. మున్సిపాలిటీ వార్డు అధికారులు, సిబ్బంది ఆధ్వర్యంలో మహమ్మద్ నిరంజన్ ఫాతిమాభేగం దంపతులను మెమోంటోలు,శాలువాలతో ఘనంగా సన్మానించారు.రెవిన్యూశాఖ ఆధ్వర్యంలో నిరంజన్‌ను పెద్దవూర తహసీల్దార్ శ్రీనివాస్, ఆర్ఐలు దండ శ్రీనివాస్ రెడ్డి, హబీబ్‌లు శాలువాతో ఘనంగా సన్మానిం చారు. కార్యక్రమంలో మున్సిపల్ వార్డు అధికారులు, విజయ్‌కుమార్,అర్చన, శ్రీనివాస్, జెన్నమల్లు, బాలాజీ, రమేష్, మహమ్మద్ సయ్యద్, కె.సంధ్య, కళ్యాణి,సైదారావు,మల్లేష్, పెంచలయ్య, నిరంజన్ కుటుంబ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి వాలీబాల్ జట్టుకు ఎంపికైన సెయింట్ జోసెఫ్ హైస్కూల్ విద్యార్థులు



నాగార్జునసాగర్,మేజర్‌న్యూస్ః పట్టణంలోని సెయింట్ జోసెఫ్ హైస్కూల్‌కు చెందిన విద్యార్థులు ఈ నెల 29న నల్లగొండ జిల్లా కేంద్రంలోని మేకల అభినవ్ స్టేడియంలో జరిగిన జిల్లా స్థాయి అండర్ -14 విభాగంలో వాలీబాల్ జట్టుకు పి.వెంకట సాయి,షేక్ నజీబ్, ఆర్.నిఖిలేష్‌లు ఉత్తమ ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయి జట్టుకు ఎంపికైయ్యారని పాఠశాల పీఈటి జై కి రణ్‌కుమార్ సోమవారం తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు జూలై 6,7 తేదీలలో హనుమ కొండ లోని జేఎన్‌వి స్టేడియంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు. రాష్ట్రస్థాయి జట్టుకు ఎంపికైన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపల్ క్లారా, పిఈటి కిరణ్‌కుమార్,ఉపాధ్యాయులు అభినందించారు.

## కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షురాలిగా అనితారెడ్డి



హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ః కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షురాలిగా పట్టణానికి చెందిన దేవరం అనితారెడ్డిని నియమిస్తూ రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్‌రెడ్డి సోమవారం ఉత్తర్వులు జారీ చేయగా ఉత్తర్వుల కాపీని కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు అనురాధ అనితారెడ్డికి నియామక పత్రాన్ని అందచేశారు. ఈ సందర్భంగా అనితారెడ్డి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు.తన నియమాకానికి సహకరించిన మంత్రి ఉత్తమ్,ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

# పేదవారందరికీ ఇళ్లను అందజేస్తాం

## ఎవ్వరు అధైర్య పడవద్దు

## నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం



చిట్యాల, మేజర్‌న్యూస్ : ప్రతి పేదవారికి సంక్షేమ పథకాలు అందజేయడమే ప్రభుత్వ లక్ష్యమని చిట్యాల పట్టణంలో ప్రతి పేదవారికి ఇండ్లను అందజేస్తామని ఎవ్వరు అధైర్య పడవద్దు అని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆన్నారు. చిట్యాల పట్టణ కేంద్రంలో అసంపూర్తిగా ఉన్న 240 డబల్ బెడ్ రూమ్ ఇండ్లను సోమవారం పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ వీటిని త్వరలో లబ్ధిదారులకు పంపిణీ చేస్తామని, గతంలో తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు కట్టించిన ఇండ్లను పోయిన ఎమ్మెల్యే వీటిని లబ్ధిదారులకు పంపిణీ చేయడం చేతకాలేదని విమర్శించారు. అసంపూర్తిగా ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇండ్ల విషయాన్నే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి ఆయన అనుమతితో లబ్ధిదారులను ఎంపిక చేసి ప్యాచ్ వర్క్ కింద ఇంటికి ఎంత ఖర్చు వస్తదో ఆ యజమానికి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ ఇండ్లకు రవాణా సదుపాయాలు సబ్ రోడ్డు, కాంపౌండ్ వాల్ నిర్మాణం చేస్తామని పేర్కొన్నారు. సొంత స్థలం ఉన్నవారికి ఇందిరమ్మ ఇండ్లను ప్రత్యేకంగా మంజూరు చేస్తామని ఈ కార్యక్రమంలో చిట్యాల మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి పోకల దేవదాసు కాంగ్రెస్ పార్టీ నాయకులు గుడిపాటి లక్ష్మీ నరసింహ, జడల చిన్న మల్లయ్య యాదవ్, మారగొని ఆంజనేయులు, బెల్లి సత్తయ్య, కోనేటి కృష్ణ, జంపాల వెంకన్న, ఏళ్ల చంద్రశేఖర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# న్యూస్ ఛానల్ పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

## బీసీ నేత ధనుంజయ నాయుడు డిమాండ్



మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : న్యూస్ కార్యాలయంపై దాడి చేసిన బిఆర్ఎస్ గుండాలను కఠినంగా శిక్షించాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనంజయ నాయుడు డిమాండ్ చేశారు. నల్లగొండ జిల్లా మిర్యాలగూడలోని బీసీ భవన్‌లో బీసీ హక్కుల సాధన సమితి ముఖ్య నాయకులతో కలసి పాత్రికేయులతో మాట్లాడుతూ ఫోన్ ట్యాపింగ్‌లో విస్తు పోయే విషయాలు బయటపెట్టిన న్యూస్. ఫోన్ టాపింగ్ కథనాలను జీర్ణించుకోలేక న్యూస్ చానల్ పై బిఆర్ఎస్ దాడి చేయడం సిగ్గు చేటు అన్నారు. ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభం పై దాడులు ఆందోళనకరం అని, బీసీ సంఘాల పక్షాన ఈ దాడిని ఖండిస్తున్నామన్నారు. కులానికి సంకెళ్లు వేయాలనే బిఆర్ఎస్ కుట్ర బహిర్గతం అయిందని, ఈ దాడి బిఆర్ఎస్ నాయకుల ఆగడాలకు నిదర్శనం అని, న్యూస్ కార్యాలయ సిబ్బందిపై దారుణంగా దాడికి పాల్పడిన బిఆర్ఎస్ నాయకులు వెంటనే అరెస్ట్ చేయాలని, పత్రికా స్వేచ్ఛకు భంగం కలిగించేలా మీడియా సంస్థల ఆస్తుల ధ్వంసం చేయడం కరెక్ట్ కాదని, వాస్తవ కథనాలు ప్రచారం చేశారని తట్టుకోలేకనే దాడికి తెగబడ్డ బిఆర్ఎస్ అని అన్నారు. ఆయన వెంట బీసీ హక్కుల సాధన సమితి మిర్యాలగూడ నియోజకవర్గ నాయకులు చేగొండి మురళి యాదవ్, జ్వాల వెంకటేశ్వర్లు దాసరాజు జయరాజు ఉన్నారు.

# చిన్నకాపర్తిలో పేదలకు ఇళ్ల స్థలాలను పంపిణీ చేయాలి

చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల మండలంలోని చిన్నకాపర్తి గ్రామంలో పేదల ఇండ్ల స్థలాల కోసం ప్రభుత్వం కొనుగోలు చేసిన భూమికి సర్వే చేసి, హద్దులు



నిర్ణయించి పట్టాలు పంపిణీ చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్యలు డిమాండ్ చేశారు. తహశీల్దార్ కృష్ణా నాయక్‌ను సోమవారం సిపిఎం బృందం కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్న కాపర్తి గ్రామంలో పదిహేను ఎకరాల పైగా భూమిని ఇండ్ల స్థలాల కోసం ప్రభుత్వం కొనుగోలు చేసి ఏండ్లు గడుస్తున్నా పట్టాలు పంపిణీ చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్న భూమిని ఇతరులు కబ్జాలకు గురి చేస్తున్నారని, వెంటనే ప్రభుత్వం కొనుగోలు చేసిన భూమికి సర్వేయర్ ద్వారా సర్వే చేసి హద్దులు నిర్ణయించి, పేద కుటుంబాలకు ఇళ్ల స్థలాల పట్టాలు పంపిణీ చేసి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు కోనేటి రాములు,రూపని ఇద్దయ్య, శిరసు హన్మయ్య, మామిళ్ళ చిన్న వెంకటయ్య, గుర్జ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్యశాలలో

# అన్ని రకాల వ్యాధుల ఔషధాలు అందుబాటులో ఉంచాలి



చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల ప్రభుత్వ వైద్యశాలలో ప్రజలకు అవసరమైన అన్ని రకాల వ్యాధుల ఔషధాలు అందుబాటులో ఉంచాలని ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ డిమాండ్ చేశారు. చిట్యాల మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో నెలకొన్న సమస్యల పై ఐద్వా ఆధ్వర్యంలో చేపట్టిన సర్వేలో ఆమె పాల్గొని మాట్లాడారు. అనునిత్యం వాడవలసిన షుగర్,బి.పి, వంటి వ్యాధి గ్రస్తులకు సరైన మందులు, ఇంజెక్షన్‌లు అందుబాటులో లేవని ఆవేదన వ్యక్తం చేశారు. వైద్యం కోసం వచ్చిన ప్రజలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా మండల అధ్యక్షురాలు రుద్రవరం పార్వతమ్మ, కడకంచి అండాలు, యాదమ్మ, బాలమణి, స్వాతి, డాక్టర్‌లు వెంకటేష్, సత్య నరేష్, సంధ్య పాల్గొన్నారు.

# వెలిమినేడు పాల సంఘం చైర్మన్‌గా మారగోని యాదయ్య



చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల మండలంలోని వెలిమినేడు పాల ఉత్పత్తి దారుల సహకార సంఘం చైర్మన్‌గా మారగోని యాదయ్యను సోమవారం సంఘం సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా యాదయ్యను నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సన్మానించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు అంతటి నరసింహ పాల్గొన్నారు.

# చిట్యాల నూతన ఎస్ఐగా మామిడి రవి కుమార్



చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల పోలీస్ స్టేషన్ నూతన సబ్ ఇన్స్పెక్టర్‌గా మామిడి రవి కుమార్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. నల్గొండ సిసిఎస్ విభాగంలో పనిచేసిన మామిడి రవిఎం బదిలీపై చిట్యాల పోలీస్ స్టేషన్‌కు నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఎస్సై రవి మాట్లాడుతూ గంజాయి, డ్రగ్స్ వినియోగించిన వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని, మద్యం తాగి ప్రజలను ఇబ్బంది పెడితే చట్టపరమైన చర్యలు ఉంటాయని, ప్రతిక్షణం సామాన్యులకు అందుబాటులో ఉండి చట్ట పరిరక్షణ చేస్తానని, పట్టణ ప్రజలు పోలీసులకు సహకరించి శాంతిభద్రతలను నెలకొల్పాలని తెలియజేశారు.

# తిరుమలనాథ స్వామి అభివృద్ధి పనులు త్వరలో ప్రారంభం



చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి గ్రామంలో తిరుమలనాథ స్వామి రహదారులు, గ్రీనరీ అభివృద్ధి పనులను నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆదేశానుసారం త్వరలో ప్రారంభిస్తామని ఆర్కిటెక్చర్ ప్లానింగ్ అధికారి, ఎండోమెంట్ ప్రభుత్వ సలహాదారుడు సోమవారం తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, కాంగ్రెస్ పార్టీ నాయకులు చల్లా ప్రసాద్, గుడిపాటి లక్ష్మీనరసింహ, జడల చిన్న మల్లయ్య యాదవ్, ఏనుగు ఏనుగు రఘు మారెడ్డి, పెదకాపర్తి మాజీ సర్పంచ్ మర్రి జలంధర్ రెడ్డి, గోలి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఏరియా ఆసుపత్రిలో పూర్తిస్థాయిలో డాక్టర్లను నియమించాలి

హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ః ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో పూర్తిస్థాయిలో డాక్టర్లను నియమించాలని సిపిఎం పట్టణ కార్యదర్శి పల్లె వెంకటరెడ్డి అన్నారు. సోమవారం పట్టణ పరిధిలోని అనుములగూడెంలో సిపిఎం పార్టీ శాఖ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. 52 మంది డాక్టర్లు ఉండాల్సిన వందపడకల ఆసుపత్రిలో 15 మంది మాత్రమే ఉండటం సరియైనదని కాదన్నారు. ఇటీవల కాలంలో అనేక మంది గుండె సంబంధిత వ్యాధులతో మృతి చెందుతున్నారని అనేక మంది డయాలసిస్ వ్యాధిన భారిన పడుతున్నారన్నారు. డయాలసిస్ రోగులకు సంబంధించి అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసి వెంటనే ప్రారంభించాలన్నారు. ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో డాక్టర్లను నియమించేందుకు చొరవ తీసుకోవాలని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని ఆయన కోరారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు రేపాకుల మురళీ, నకినబోయిన శంభ య్య, గోవిందు,వెంకన్న,కోటేశ్వరరావు,కోటయ్య, గోవిందమ్మ పాల్గొన్నారు.



# నిజామొద్దిన్ మృతి బాధాకరం



హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్‌: మాజీ జడ్‌పిటిసి, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు ఎం.డి నిజామొద్దిన్ మృతి తీరనిలోటు అని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గన్నా చంద్రశేఖర్ అన్నారు.సోమవారం మండలం లోని లింగగిరి గ్రామంలో చంద్రశేఖర్ నిజామొద్దిన్ మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరికి సుపరిచితమైన నాయకుడు నిజామొద్దీన్ అన్నారు. ప్రజాసమస్యల పరిష్కారంలో ముందుండే వారన్నారు.అన్నివర్గాల ప్రజలను కలుపుకుని సమస్యల పరిష్కారంలో,అభివృద్ధిలో లింగగిరిని ముందుంచారన్నారు. సిపిఐ పార్టీ తరపున నిజామొద్దిన్ కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతిని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు, పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి దేవరం మల్లీశ్వరీ, రమేష్,మామిడి వెంకయ్య, సత్యనారాయణ,సోమగాని కృష్ణలు పాల్గొన్నారు.

**హుజూర్‌నగర్‌రూరల్ :** జిల్లా కాంగ్రె స్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎం.డి



నిజామొద్దిన్ మృతి బాధాకరమని ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కోల నాగేశ్వరరావు అన్నారు.సోమవారం మండల పరిధిలోని లింగగిరి గ్రామంలో నిజామొద్దిన్ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో వివిధ హోదాల్లో సమాజం కోసం పనిచేసిన గొప్ప నాయకుడు గుండెపోటుతో మరణించడం అత్యంత బాధాకరమన్నారు.గత 30 ఏళ్ల రాజకీయ జీవితంలో నిజామొద్దిన్ ప్రజల సంక్షేమానికి పాటుపడిన గొప్ప నాయకుడన్నారు. నివాళులర్పించిన వారిలో టియూడబ్ల్యూజే నాయకులు నరేందర్ రెడ్డి,రాంప్రసాదస్, నాగుల్ మీరా,శ్రీనివాసచారి, శ్రీనివాస్, జానిపాషా, శేషంరాజు, రాంరెడ్డి,రామనాథం,రామకృష్ణ, వెంకటరెడ్డి, రామకృష్ణ, అంజయ్య పాల్గొన్నారు.

# జూలై 14న
# సిఎం భారీ బహిరంగ సభ
## తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా
## రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం
## తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్

తిరుమలగిరి మేజర్ న్యూస్ : జూలై 14న తిరుమలగిరి మండలంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యటించనున్నారని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ తెలిపారు. ఈ సందర్భంగా భారీ బహిరంగ సభకు స్థల పరిశీలన చేశారు. అనంతరం విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభోత్సవం చేస్తారని అనంతరం భారీ బహిరంగ సభలో ప్రసంగించినున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. నియోజకవర్గంలోని కాంగ్రెస్ కార్యకర్తలు భారీగా తరలివచ్చి సభను విజయవంతం చేయాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఎల్సోజు నరేష్, ఆర్డిఓ వేణుగోపాల్, ఎమ్మార్వో హరిప్రసాద్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## పని ప్రదేశాలలో
# లైంగిక వేధింపుల నివారణకై ఇంటర్నల్ కమిటి ఏర్పాటు చేయాలి
## జిల్లా కలెక్టర్



సూర్యాపేట కలెక్టరేట్, మేజర్‌న్యూస్ : పని ప్రదేశాలలో లైంగిక వేధింపుల నివారణ కొరకు కార్యాలయాలలో ఇంటర్నల్ కమిటి ఏర్పాటు చేయాలని అధికారులకి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ సూచించారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబుతో కలిసి జిల్లా కలెక్టర్ పాల్గొని ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వారం రోజుల్లో జిల్లా, మండల స్థాయి కార్యాలయాలలో ఇంటర్నల్ కమిటి ఏర్పాటు చేస్తూ వారం రోజుల్లో సంక్షేమ అధికారి కార్యాలయంలో సమర్పించాలని సూచించారు. కమిటి ఏర్పాటు చేయకపోతే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రజావాణిలో పరిష్కరించిన దరఖాస్తులు మరల జిల్లా అదనపు కలెక్టర్ ఆధ్వర్యంలో అధికారులతో కలిసి ఏర్పాటైన కమిటి ప్రతి శాఖకి సంబంధించి పరిశీలించిన ప్రజావాణి దరఖాస్తులు యాదృచ్ఛికంగా కొన్ని దరఖాస్తులు మరల పరిశీలించి వాటిని పరిష్కరించడంలో నాణ్యత పాటిస్తున్నారా లేదా అని పరిశీలిస్తామని అర్జీలు పరిష్కరించటంలో ఏమైనా తప్పులు దొర్లితే చర్యలు తీసుకుంటామని ఆదేశించారు. జిల్లా అధికారులు తమ శాఖ పరిధిలో ఉన్న లోకాయుక్త, మానవ హక్కుల కమీషన్, ఎస్సీ, ఎస్టీ కమీషన్, స్థానిక కోర్టు కేసులకి సంబంధించి కౌంటర్ ఫైల్, కేసు క్లోజ్, కోర్ట్ ఆర్డర్ అమలు లాంటివి తప్పనిసరిగా అమలు చేయాలని సూచించారు. జిల్లా అధికారులు తమ పరిధిలోని సిబ్బందికి పరిపాలనకి సంబంధించి పలు సూచనలు చేస్తూ పనులు త్వరగా అయ్యేలా చూడాలని తెలిపారు. ప్రజావాణి దరఖాస్తులలో భూ సమస్యలపై 62, ఎంపిడిఓ లకి 26, మున్సిపల్ కమీషనర్లకి 5, డిపిఓ 4, డిఐఓ 4, ఇతర శాఖలకు సంబంధించినవి 22 మొత్తం 123 మొత్తం దరఖాస్తులు వచ్చాయని వాటిని పరిష్కరించేందుకు సంబంధిత అధికారులకి పంపించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో డిఆర్‌డిఏ పిడి వివి అప్పారావు, డిపిఓ యాదగిరి, వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, డిఈఓ అశోక్, సిపిఓ కిషన్, సంక్షేమ అధికారులు దయానంద రాణి, శంకర్, శ్రీనివాస్ నాయక్, జగదీశ్వర్ రెడ్డి, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఫిర్యాదులపై వెంటనే చట్టపరంగా చర్యలు తీసుకోవాలి : జిల్లా ఎస్పీ

సూర్యాపేట కలెక్టరేట్, మేజర్‌న్యూస్ : శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యలు పరిష్కరిస్తూ బాధితులకు అండగా ఉంటూ ఫిర్యాదులపై వెంటనే చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ కె నరసింహ అన్నారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజావాణి సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులతో మాట్లాడి వారి అర్జీలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఫిర్యాదుదారులకు బరోసా కల్పించాలని, ప్రతి అంశాన్ని చట్టపరిధిలో పరిష్కరించడంలో, బాధితులకు న్యాయం చేయడంలో వేగంగా చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను ఆదేశించారు.



# ప్రజాస్వామ్య బద్ధంగా పాల సంఘం డైరెక్టర్లను ఎన్నుకోవాలి

చిట్యాల, మేజర్‌న్యూస్ : వెలిమినేడు పాల సంఘం డైరెక్టర్ల ఎన్నికలను ప్రజాస్వామ్యబద్ధంగా నిర్వహించాలని కోరుతూ సోమవారం చిట్యాల పాలశీతలికరణ కేంద్రంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఆరూరి శ్రీశైలం, పాల సంఘం మాజీ చైర్మన్ గడ్డం సూర్యప్రకాశ్ రెడ్డి వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాల సంఘం సర్వసభ్య సమావేశం నిర్వహించకుండానే అప్రజాస్వామికంగా ఇద్దరు డైరెక్టర్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు ప్రకటించడాన్ని సంఘం సభ్యులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పైళ్ల రఘుమారెడ్డి, నాతి శ్రీను, సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# షీ టీమ్స్, డ్రగ్స్, సైబర్ నేరాలపై పటిష్టంగా పనిచేస్తున్నాం
## డబ్లుఎస్ఐ నీలిమ




చివ్వేంల, మేజర్‌న్యూస్ : జిల్లా ఎస్పీ నరసింహ ఆధ్వర్యంలో షీ టీమ్స్, డ్రగ్స్, సైబర్ నేరాలపై పటిష్టంగా పని చేస్తున్నామని సూర్యాపేట షీ టీం డబ్లుఎస్ఐ నీలిమ అన్నారు. సోమవారం చివ్వేంల పోలీసు స్టేషన్ పరిధిలోని తిరుమలగిరి ఉన్నత పాఠశాలలో షీ టీమ్స్, డ్రగ్స్, సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలపై పోలీసు కళాబృందంతో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి స్కూల్, కాలేజీలలో చదువుకునే విద్యార్థులు ఇంటర్నెట్‌ను సద్వినియోగం చేసుకోవాలి, సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురికావద్దన్నారు. బ్యాంక్ ఖాతా, ఏటిఎం కార్డు వివరాలు, ఓటిపి వివరాలకు ఇతరులకు ఇవ్వవద్దని సూచించారు. సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని అన్నారు. అలాగే వేధింపులపై 100కు సమాచారం ఇవ్వాలని కోరారు. ఎవరైనా ఆకతాయిలు ఆడపిల్లలను, మహిళలను వేధింపులకు గురిచేస్తే సూర్యాపేట షీ టీం ఫోన్ నంబర్ 8712686056 కి సమాచారం ఇవ్వాలని తెలిపారు. అనంతరం పోలీసు కళాబృందం వారు చక్కటి సాంస్కృతిక, పాటలతో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శైలజ, సూర్యాపేట షీ టీం హెడ్ కానిస్టేబుల్ రాజేందర్, మహిళా కానిస్టేబుల్ ఉమామహేశ్వరి, కళాబృందం ఇంచార్జి మల్లయ్య, సభ్యులు గోపయ్య, చారి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అవసరమైన వారికి లయన్స్‌క్లబ్ ఆర్థిక చేయూతనిస్తుంది

నేరేడుచర్ల,మేజర్‌న్యూస్‌: పేదల పక్షాన అవసరం ఉన్నవారికి లయన్స్‌క్లబ్ ఆర్థిక చేయూతనంది స్తుందని లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ చల్లా ప్రభాకర్ రెడ్డి అన్నారు.సోమవారం మండలంలోని మేడారం గ్రామానికి చెందిన వేముల వెంకటేశ్వర్లు కుమార్తెలైన వేముల ర మ్యశ్రీ, వీరమణి,వెన్నెలకు లయన్స్‌క్లబ్ సభ్యులు స్వచ్ఛంధంగా వసూలు చేసిన రూ.45 వేల ఆర్థిక సహాయాన్ని లయన్స్‌క్లబ్ అధ్యక్షులు జిలకర్ర రామస్వామి ఆధ్వర్యంలో అందచేశారు.ఈ సందర్భంగా ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ లయన్స్‌క్లబ్ సేవలు విస్తృతంగా అవసరం ఉన్నవారికి అందిస్తూ నిజమైన మానవతా మార్గాన్ని అనుసరిస్తోందన్నారు.కార్యక్రమంలో గుండ్రెడ్డి సైదిరెడ్డి,షేక్ యూసూఫ్,రాచకొండ అంజయ్య,గుండా సత్యనారాయణ, బండి శ్రీనివాస రావు పాల్గొన్నారు.



# ఆర్.కే. కిచెన్, ఫ్యామిలీ రెస్టారెంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలంలోని పోలేపల్లి గేట్ వద్ద, వన మైసమ్మ గుడి సమీపంలో ఏర్పాటు చేసిన ఆర్.కే.కిచెన్ ఫ్యామిలీ రెస్టారెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బాలునాయక్ హాజరై, రెస్టారెంట్‌ను ప్రారంభించి, హోటల్ యజమానికి శుభాకాంక్షలు తెలిపారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యువత స్వయంకృషితో ఎదగాలని అదేవిధంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వము వచ్చిన తర్వాత యువతకు పెద్దపీట వేస్తుందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా హోటల్ నిర్వాహకులు ఎమ్మెల్యేకు ఘనంగా స్వాగతం పలికి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్, సీనియర్ నాయకులు కొలకులపల్లి గ్రామానికి చెందిన, మాజీ ఎంపీటీసీ, మాడుగుల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బట్టు కిషన్ రెడ్డి, మాజీ సర్పంచ్ అంగిరేకుల గోవర్ధన్, యువజన కాంగ్రెస్ పార్టీ చింతపల్లి మండల అధ్యక్షుడు మునుకుంట్ల శేఖర్ గౌడ్, వన మైసమ్మ గుడి చైర్మన్ సిద్ధగోని కృష్ణ గౌడ్, మాజీ జడ్పీటీసీ మాస మంజుల భాస్కర్, మాజీ ఎంపిటిసి పాషా బాయ్, మద్దెల కృష్ణ, అజార్, మదార్, హోటల్ ప్రొప్రైటర్స్ రఫిక్, కిషోర్ యాదవ్, కిషోర్ యాదవ్ కుటుంబ సభ్యులు, పురోయితులు కార్తీక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ఎంపిటిసి మునుకుంట్ల శేఖర్ గౌడ్, నవీన్, జంగయ్య, ఖలీల్, జావేద్, సాయిరాం, శ్రీకాంత్, వివిధ అనుబంధ సంఘాల, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యుఐ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అధిక ఫీజులు వసూలుకు పాల్పడుతున్న నారాయణ, శ్రీ చైతన్య

# విద్యాసంస్థలను బ్యాన్ చేయాలి

### - నిబంధనలకు విరుద్ధంగా స్టేషనరీ యూనిఫామ్ అమ్మకాలపై విద్యాశాఖ అధికారులు స్పందించాలి

### - ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఉప్పుల శాంతి కుమార్



**భువనగిరి జిల్లా బ్యూరో**

అధిక ఫీజులు వసూలు చేస్తున్న నారాయణ శ్రీ చైతన్య పాఠశాలలను రద్దు చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఉప్పుల శాంతి కుమార్ డిమాండ్ చేశారు. ఫీజుల నియంత్రణ చట్టాన్ని ఉల్లంఘిస్తూ స్టేషనరీ పేరుతో బుక్ స్టాల్ ఏర్పాటు చేసుకొని లక్షలాది రూపాయలు విద్యార్థులు తల్లిదండ్రుల నుండి వసూలు చేస్తున్న ఈ విషయంపై సోమవారం ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యాలయంలో మాట్లాడుతూ ఫీజుల నియంత్రణ చట్టం తుంగలో తొక్కి అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థి తల్లిదండ్రులను దోపిడీ చేస్తున్న విద్యాశాఖ అధికారులు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదన్నారు. పేద విద్యార్థి తల్లిదండ్రులను ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలు ఆసరాగా చేసుకొని కాసులు వసూలుకు పాల్పడుతున్న విద్య హక్కు చట్టాన్ని తుంగలో తొక్కి అక్రమాలకు పాల్పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు విద్యార్థుల నుంచి వసూలు చేస్తున్న ఫీజులు వివరాలను నోటీసు బోర్డులో ఉంచాలినీ, విద్య హక్కు చట్టం ప్రకారం ప్రతి ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఎస్సీ ఎస్టీ బీసీ వికలాంగులు పేదల వర్గాల విద్యార్థులకు 25% పీజి రాయితీ ఇవ్వాలని నిబంధనలు ఉన్నప్పటికీ ఈ నిబంధనలను నారాయణ పాఠశాల నిర్వాహకులు ఏ కోశానా అమలు చేయడం లేదన్నారు. (జీవో నెంబర్ 42)2010 ప్రకారం డొనేషన్లు క్యాప్టేషన్ ఫీజులు వసూలు చేయకూడదని, ఆట స్థలం తప్పనిసరిగా మున్సిపాలిటీ పరిధిలో 1000 చదరపు మీటర్లు ఉండాలని నిబంధనలు ఉన్నా ఆ నిబంధన తుంగలో తొక్కి తముష్టానుసారంగా వ్యవహరిస్తున్న జిల్లా విద్యాశాఖ మాత్రం నిమ్మకు నీరత్తినట్టుగా వ్యవహరించడంలో ఆంతర్యం ఏమిటని, విద్యాశాఖ అధికారుల అనుమతులతోనే అదనపు ఫీజులు వసూలు చేస్తున్నామని బహిరంగంగా యాజమాన్యం చెప్పడం వెనక ఆంతర్యం ఏంటని ఆయన ప్రశ్నించారు. తక్షణమే జిల్లా విద్యాశాఖ అధికారులు ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలపై దాడులు నిర్వహించి పర్మిషన్ లేనటువంటి విద్యాసంస్థలను తక్షణమే సీజ్ చెయ్యాలని లేనిపక్షంలో దాడులు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకుల వంశీ, శివ, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# నిలువ నీడలేని నిరుపేదలకు గూడు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం

## చండూర్ మార్కెట్ చైర్మన్ దోటి నారాయణ

మునుగోడు, మేజర్‌న్యూస్ : నిలువ నీడలేని నిరుపేదలకు గూడు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం అని చండూర్ మార్కెట్ చైర్మన్ దోటి నారాయణ అన్నారు. సోమవారం మండలంలోని జక్కల వారి గూడెం గ్రామంలో మంజూరు అయిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులుకు ముగ్గు పోసి కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు.అదేవిదంగా మునుగోడు పట్టణానికి చెందిన మొహమ్మద్ యూనిస్‌కి మంజూరు అయిన ఇందిరమ్మ ఇళ్లకు మాజీ కో ఆప్షన్ సభ్యులు కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు భీమనపల్లి సైదులు, చండూరు మార్కెట్ డైరెక్టర్ కుంభం చెన్నారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మునుగోడు పట్టణ అధ్యక్షులు ఆరేళ్ల సైదులు, ఎంపీడీవో విజయ్ భాస్కర్,హౌసింగ్ ఏఈ అనిల్, మునుగోడు గ్రామపంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి, మాజీ సర్పంచ్ జక్కల శ్రీను, గ్రామ శాఖ అధ్యక్షులు జక్కల మహేష్, సిపిఐ గ్రామ శాఖ అధ్యక్షులు జక్కల మల్లయ్య, అంజయ్య, మాజీ వార్డ్ మెంబర్ పందుల నరసింహా, మొహమ్మద్ సాదిక్ పాషా, అజీమ్ లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.





# శ్రీ వేణుగోపాల స్వామి దేవస్థానం కమిటీ చైర్మన్‌గా అల్వాల జంగయ్య గౌడ్

### శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే బాలునాయక్



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం గోడకొండ్ల శ్రీ వేణుగోపాలస్వామి నూతన చైర్మన్‌గా అల్వాల జంగయ్య గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ నియామక పత్రం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో మాజీ ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్, అంగిరేకుల గోవర్ధన్, మాస భాస్కర్, మద్దెల కృష్ణ, బెదరకోట భాస్కర్, నర్సిరెడ్డి, శేఖర్, జగదీష్, యాదయ్య, జంగయ్య, మదార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ జిల్లా బ్యూరో**



ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం అయన జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సోమవారం మొత్తం 122 ఫిర్యాదులు రాగా, జిల్లా అధికారులకు 67, రెవెన్యూ శాఖకు 55 ఫిర్యాదులు వచ్చాయి. వీటిలో ఎప్పటిలాగే ఎక్కువ ఫిర్యాదులు వ్యక్తిగత విషయాలకు సంబంధించి, భూములకు సంబంధించి, ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు సంబంధించి ఉన్నాయి. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ జిల్లా అధికారులతో మాట్లాడుతూ ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం చేయవద్దని, ప్రజావాణి ఫిర్యాదులతో పాటు, ముఖ్యమంత్రి ఫిర్యాదులు, తదితర వాటిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పరిష్కరించాలని సూచించారు. స్థానిక సంస్థల ఇన్చార్జి అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, స్పెషల్ కలెక్టర్ సీతారామారావు, గృహ నిర్మాణ శాఖ పీడి రాజ్ కుమార్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేఖర్ రెడ్డి, జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



నందికొండ, మేజర్‌న్యూస్ : నాగార్జునసాగర్ శివం హోటల్ వద్ద సాయంత్రం నాలుగు గంటలకు జరిగిన రోడ్డు ప్రమాదంలో హాలియాకు చెందిన కరాటే మాస్టర్ రమేష్ మృతి చెందారు. ఆయన అసిస్టెంట్‌కు తీవ్ర గాయాలు కాగా హైదరాబాద్ ఆస్పత్రికి తరలించారని, ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని నాగార్జునసాగర్ టౌన్ ఎస్ఐ ముత్తయ్య తెలిపారు.